**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది. 01.12.2017.**

## <u>పదవీవిరమణ పొందిన పోలీస్ సిబ్బందికి ఆత్మీయ వీడ్కోలు</u>

విధి నిర్వహణలో భాగంగా విజయవాడ నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ పోలీస్‌స్టేషన్లు మరియు విభాగాలలో సుదీర్ఘకాలం ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించి, కర్తవ్య పాలనలో చిత్తశుద్ధి, అంకిత భావంతో పోలీస్ శాఖ ద్వారా ప్రజలకు విశిష్ట సేవలందించి పదవీవిరమణ చేసిన పోలీస్ సిబ్బంది వీడ్కోళ్ళ అభినందన సభ ది.01.12.2017న నిర్వహించడం జరిగింది.

పోలీస్ కమిషనర్ కార్యాలయం నందు నిర్వహించిన ఈ కార్యక్రమంలో పదవీ విరమణ చేస్తున్న సి.టీ.సి లో విధులు నిర్వహిస్తున్న ఏసిపి శ్రీ వై.శ్రీనివాసరావు, వెహికన్సీ రిజర్వ్‌లో ఉన్న డిఎస్‌పి శ్రీ వి.రాజగోపాల్ మరియు 4వ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో హెడ్‌కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న శ్రీ కె.గంగాధరావులను పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపియస్ గారు పూలమాలతో సన్మానించి, పోలీస్ శాఖ ద్వారా ప్రజలకు సమర్ధవంతమైన సేవలు అందించినందుకు అభినందించి వారికి పెన్షన్ బెనిఫిట్స్ అందజేశారు.

కార్యక్రమంలో విజయవాడ జాయింట్ పోలీస్ కమీషనర్ శ్రీ బి.వి.రమణకుమార్ ఐపిఎస్ గారు, అడ్మిన్ డిసిపి శ్రీ జె.బ్రహ్మారెడ్డి ఐపిఎస్, లా & ఆర్డర్ 1 డిసిపి డా॥ శ్రీ గజరావు భూపాల్ ఐపిఎస్ గారు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి శ్రీ ఎస్.రమేష్ బాబు, సిటీ ఆర్మ్‌డ్ రిజర్వ్ ఏసిపి శ్రీ కె.కోటేశ్వరావు, ఏఓ శ్రీ రాజాభాస్కర్ గారు విజయవాడ పోలీస్ అసోషియేషన్ అధ్యక్షులు శ్రీ సోమయ్య మరియు పదవీవిరమణ చేసిన పోలీసు సిబ్బంది కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

-- xx --